# పఠనము - 2

# దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను

## దేవుని పథకము

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను (అనగా నీవుకూడా), కాగా ఆయన తన తండ్రి కుమారునిగా పుట్టినవాని యందు విశ్వాసము ప్రతీవాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను." (యోహాను 3:16)

దేవుడు అతి సుందరవంతమైన ప్రపంచమును సృజించినాడు, ఆయన పథకము ప్రకారము ఆయనను సేవించుచు సుత్తించవలెను. అయితే ఈ పథకము మొదటి నరుని నుండి ఇప్పటి వరకు నీవును నేనును నాశనము చేసితిమి. మన మందరమును దేవునికి వ్యతిరేకము చూపితిమి. ఆయన లేకుండా జీవించుటకు మనము నిర్ణయము తీసుకొంటిమి. దీనిని బైబిలు పాపము అని పిలువబడుచున్నది. దీనిని బట్టి సర్వమానవాళి భయంకరమైన స్థితిలోకి పడిపోయి, సమస్తమును తారుమారు చేసియున్నాడు.

## దేవుని కుమారుడు

"ఏలయనగా అందరును పాపమును చేసి,దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నాడు". (రోమా 3:23)

మనము మన పాపముల వలన ఫలితములను అనుభవింతుము మరియు దేవునిని తిరస్కకరించితిమి, దానిని దేవుడు చిరకాలము తిరస్కరించినాడు. అయితే దేవుడు ఆయన అద్వితీయ కుమారునిని అనగా తన్ను తాను ఈ లోకములోనికి వచ్చి మన

కష్టములను బాధలను పంచుకొనియున్నాడు. కాని మానవులేకాక, యేసు పాపము చేయలేదు. అయితే మన తిరుగుబాటును వ్యతిరేకము చేసియున్నాడు. యేసు అత్యున్నతుడైన నిరపరాధి యేసుపై దేవుడు మన తిరుగుబాటును బట్టి కోపించెను. మనలను శిక్షించుటకు బదులుగా, ఆయన మరణమును పొందియున్నాడు. మన పాపములను ఆయన భరించియున్నాడు. అయినను ఆయన చనిపోయి ఆలాగుననే లేడు. మన కొరకు ఆయనను మరణము నుండి పునరుత్థానునిగా చేసి, తన్ను తాను సమాధాన పర్చుకొనెను. యేసు యొక్క జీవితము, మరణము మరియు పునరుత్థానము మనకు మార్గమును ఏర్పాటుచేసి దేవునితో సంబంధము పునరుజ్జీవింపజేసెను.

## దేవుని క్షమాపణ

"అతి క్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లాడు, వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందాను". (సామెతలు 28:13)


మనము దేవునితో సమాధానము కలుగకు ముందు, మన తిరుగుబాటునకు చాలా విచారించవలెను, మరియు దేవుని క్షమాపణ కోరవలెను మరియు యేసు తను కొరకు చనిపోయెనని నమ్మవలెను. దేవుడు మనలను క్షమించిపుడు ఆయనతో సమాధాన పర్చబడి మరియు మన జీవితములను మరలా కట్టుకొందుము. అతి నిజముగా తిరిగి జన్మించుటయే, ఎందుకంటే దేవుడు నూతన జీవితమును పొందుదుము. దేవుడు మనకు పరిశుద్ధాత్మని అనుగ్రహించును, అయనే దేవుడు ఆయన మన జీవితములను నడిపించుకొనుటకు సహాయము చేయుము.

## దేవుని జవాబు


"యేసు - నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప ఏవడను తండ్రి యొద్దకురాడు" (యెహాను 14:6)

దేవునితో సమాధానపర్చబడుటకు మానవుడు, అనేక విధములుగా కృషి చేయుచున్నాడు మంచి క్రియలు, ప్రేమ మరియు మతము ఈ విషయములలో వారి గురిని సంపాదించుటకు కృషి చేయలేరు. కాని అవి దేవుని జవాబుకాదు, దేవుని జవాబు **యేసు** యై యున్నాడు.


1. మానవుని సమస్య
   – వేరగుట





2. మానవుని సాధింపు
   – పొందలేక పోవుట




3. దేవుని పరిష్కారము
   – సిలువ




4. మానవుని జవాబు
   – క్రీస్తు గ్రహించుట



## మన అవకాశము

"అదేమనగా - యేసు ప్రభువుని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు." (రోమా 10:9)

నేను ప్రపంచమును తీర్పుతీర్చుటకు ఏదో ఒక రోజున తిరిగివచ్చెదనని, చనిపోయినవారికి, సజీవులకు తిరిగివచ్చెదనని, యేసు చెప్పెను. ఇది జరిగినప్పుడు దేవునితో సమాధాన పడినవారు ఆయన సన్నిధిలో జీవితాంతము సజీవులుగా యుందురు. మనము దేవుని తిరస్కరించిన యెడల ఆయన ద్వారా తన పథకమును విమోచించిన యెడల, మన తీర్మాణములకు ఫలితము ననుభవించుదుము, అనగా మంచిదేదియు లేక, స్నేహితులు లేక, నిరీక్షణ లేక, ప్రేమ, మరియు దేవుడు లేకుండా నిత్యత్వము అనుభవించుదుము. మనకు దేవుడు అవకాశమునిచ్చుయున్నాడు. ఆలస్యము కాకమునుపే ఈనాడే మనము తీర్మానించుకొనవలెను. ఇది చాలా ప్రాముఖ్యమైన తీర్మానము మనము జీవితమా లేక మరణమా, అని జాగ్రత్త ఉండవలెను.

## సంపూర్ణులగుటకు జీవము

"ఆ జీవము సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని - మీతో నిశ్చయముగా యేసు చెప్పెను." (యోహాను 10:10)

దేవుడు ఈ ప్రపంచమును మార్చవలెనని ఆశించుచున్నాడు. అది ఆయన నీ ద్వారా నా ద్వారా వచ్చి, మన సమస్యలలో పాలివాడై మన హృదయములలో నివసించుచు, మన ఆనందములలో పాలివాడై, ఆయన పరిశుద్ధాత్మను ఇచ్చినందున, ఎల్లకాలము ఆయన సంకల్పించున్నట్లు జీవించవచ్చును.

## మన జవాబు

యేసు చేసిన పని అంతటిని సాధించుటకు నాలుగు సులభమైన మెట్లు ఉన్నవి:-

1. మనము దేవునిని ఇష్టపడలేకపోవుట వలన మనము దేవుని పద్ధతులలో నుండలేక పోవుచున్నాము.

2. మనము దేవుని సహాయము కావలెను. ఎందుకంటే మనము మన సొంత మార్గములోకాక, దేవుని మార్గములో (మారుమనస్సు) పొందవలెను.

3. మనము యేసుక్రీస్తును, దేవుని కుమారుడని, శిలువపై మన పాపముల కొరకై చనిపోయియున్నాడని, దేవునితో సమాధానపర్చి యున్నాడని నమ్ముట చాలా అవసరము.

4. దేవుడు యేసును మనము నుండి తిరిగి లేపి యున్నాడని, తండ్రి కుడి పార్శ్యమున కూర్చుండి యున్నాడని నమ్ముట చాలా అవుసరము. మనము యేసును నమ్ముట మరియు ఆయన మన ప్రభువు రక్షకుడు అని నమ్మి మన జీవితములను ఆయనకు సమర్పించుకొనవలెను. మనము ఎవరైనను ప్రభువు అని ఒప్పుకుంటే అతనిని బాస్‌గా చేయుచున్నాము. యేసు మనకు ఏ పని అయిన చేబుతే, దానికి చేయుటకు విధేయత చూపవలెను.

## దేవుని నిశ్చయత

ఇంతవరకు నీవు చేయలేని ప్రార్ధన నీ హృదమములో నుండి నీవు ప్రార్థించితివి, పాఠము ముగించిన తరువాత నీవు ప్రార్థించితే, అపుడు నీవు క్రైస్తవుడుగా ఉన్నావని అర్ధము. దేవుడు నమ్మదగిన వాడు గనుక ఆయన ఇచ్చినమాట వాగ్ధానము తిరిగి తీసుకొనడు, ఆయన అబద్ధమాడడు. నీవు యేసు యొక్క పాల్గొనువాడువు మరియు శిష్యుడవై ఉందువు. నీవు తీసుకొనిన మెట్టు మొదటిదై యుండవచ్చును. నీవు దేవుని పిల్లవాడివి మరియు పరిశుద్ధాత్మను ఆయన నీకు ఇచ్చెను, ఆపై నీవు దేవుని కిష్టమైన జీవితమును జీవించవచ్చును. ఒక క్రొత్త పిల్లవానివలే, ఎదుగుటకు చాలా అవసరాలున్నవి. ఆ విధముచే నూతన క్రైస్తవుడవు. ఆ గ్రంథములో మిగిలిన సంగతులన్నింటిని చదువును, నీవు క్రైస్తవుడవు గనుక దేవునితో నీవు వాటిని చేయును.

## ప్రశ్నలు మరియు అంశములు :

1. ఈ క్రిందినున్న వచనములు దేవుడు ఎందుకు తన కుమారునిని ఈ లోకములోనికి పంపెనని తెలుపుచున్నవి ? (యోహాను 3:16-18; యెహాను 17:2)

2. దేవునిని సంతోషపెట్టుకపోవుట వలన (పాపము వలన) ఫలితములు ఏవి? (యెషయా 59:2)

3. మనము ఏమి చేయవలెను ? (మార్కు 1:15; అపో3:19)

4. క్షమాపణ అనగా తీసివేసుకొనుట మరియు మర్చిపోవుట. 1 యోహాను 1:9 అనువచనమును చదివి గ్రహించుము.

5. మనము దేవునిని ప్రేమించినయెడల, మనము ఏమి చేయుదుము? (యోహాను 14:23)

6. మనము క్రైస్తవుడైనపుడు పరిశుద్ధాత్మను నిజముగా పొందుదుమా ? (ఎఫెసీ 1:13-14)

7. నీవు ధైర్య పర్చబడుటకు ఈ వచనములు చదువుము; యోహాను 1:12; యోహాను 5:24; రోమా 5:8; హెబ్రీ 13:5; 1 యోహాను 5:11,12)

## ప్రార్థన :

సర్వశక్తుడవైన దేవా, అవును నీ మహిమను నేను పొందలేక పోవుటకు నేను ఇష్టపడుచున్నాను. నీ దృష్టిలో నేను పాపము చేసితిని, నన్ను క్షమించుము. మార్గము కాకుండా నీ మార్గములో నేను నడుచుదును. నేను పొందవలసిన శిక్షను పొందకుండా నా స్థానములో యేసు సిలువపై మరణించినందుకు నీకు వందనములు. నీవు యేసును మరణము నుండి లేపినందుకు, ఆయన ఈనాడు లేచియున్నందులకు నేను సంతోషించుచున్నాను. నా జీవితమునకు యేసును నా ప్రభవుగా చేసుకొనుచున్నాను. ఇపుడే నా జీవితములోనికి రమ్ము, నేను నూతన పర్చబడుదును. నా ప్రార్థన విన్నందుకు నీకు వందనములు. నాకివ్వబడిన పరిశుద్ధాత్మ శక్తితో, మిగిలిన నా జీవితము గుడుపుటకు ఆశించుచున్నాము. నాకు సహాయము దయ చేయుము. దీనిని యేసు నామమున ప్రార్థించుచున్నాము. ఆమేన్.